# వెలుగులో నడచుట

## Walking in the Light

## ఉపోద్ఘాతము

బేత్లెహేము నందు యేసు పుట్టుకతో మత్తయి, లూకాలు వారి సువార్తను ప్రారం భించినారు. మార్కు, యోహానులు మొదటి ముప్పది సంవత్సరములను దాటి, యేసు, దేవుని రాజ్యమును, ఆ రాజ్య సంస్కృతినందలి నిత్య జీవపు శ్రేష్ఠతను బోధించుటతో ప్రారంభించినారు. ఇశ్రాయేలీయులకు సువార్త ప్రకటించు పనిని యేసు ప్రారంభించిన కాలములో లేవీయ యాజకత్వము ద్వారా సంక్రమించిన ప్రధాన యాజకుని స్థానమును సద్దూకయ్యులు చేపట్టియున్నారు. వ్రాయబడిన మోషే ధర్మశాస్త్రమును గూర్చిన వారి వేదాంతములతో, సాధారణ మనుష్యుల మనస్సులను పరిసయ్యులు నియంత్రిస్తూఉన్నారు (మత్తయి 15:7-14). జీవ నియమమును అర్థము చేసికొనుటకు మనము యేసు బోధలను చదువవలసిన అవసరం ఉన్నది. దేవుడు నాలుగు సువార్తలలో యూదుల సందర్భము నందు దానిని మనకు బయలుపరచినాడు.

జీవితమును, మోషే ధర్మశాస్త్రపు న్యాయ స్వభావమునుండి జీవనియమము వైపు త్రిప్పుటను గూర్చి వారి ఆలోచనను కదిలించాలని యేసు వారిని ప్రశ్నించినాడు (మత్తయి 5:17-20). ప్రకృతి చట్టము, మొక్కల జీవితపు ఎదుగుదలను వివరించినట్లు, జీవనియమము జీవాత్మ యొక్క ఎదుగుదల దృగ్విషయమును వివరిస్తుంది. ఈరెండు చట్టములు ఒక దానిని ఒకటి ఎలా అభినందించుకొంటున్నాయో అర్థము చేసికొనుటకు రెండు ముఖ్యమైన మాటలు “నెరవేరు,” “నెరవేర్చుబడవలెను (కోరు)” (మత్తయి 5:17; రోమా 8:1-4 చూడండి). మోషే ధర్మశాస్త్రము, దేవుని ప్రజలు తమ పొరుగువారి వస్తువలను ‘ఆశింపకుండుట’ కోరుకొంటుంది (నిర్గమ. 20:17). అపొస్తలుడైన పౌలు “అయితే పాపము ఆజ్ఞను హేతువు చేసికొని సకల విధమైన దురాశలను నా యందు పుట్టించెను” రోమా 7:8 అన్నాడు.

ఈ ధర్మశాస్త్రము కోరు వాటిని క్రైస్తవులు ఎలా నెరవేరుస్తారు? యేసు, కొండ మీద ప్రసంగములో, నరహత్య, జారత్వము అను వాటిని అడ్డగించు చర్యను గూర్చి వివరించినట్లు, మనము సమస్య మూలముతో వ్యవహరించవలెను (మత్తయి 5:21- 32). మనము మొదట, మన నడవడికనందలి తప్పును కనుగొనుటలో మనలను మనము పరీక్షించుకొనవలెను. ఆ తరువాత మనము ఆ తప్పును దిద్దుకొనుట కొరకు జీవనియమమును గూర్చి యేసు బోధను వినవలెను. మోషే ధర్మశాస్త్రము ఆత్మ సంబంధమైన చట్టము. అది మానవుల ఆత్మకు సంబంధించినది. యూదులు వారి దురాశ అను చర్యను పాపముగా గుర్తించునట్లు వారికి సహాయపడుటకు అది పనిచేసి నది (రోమా 7:13). క్రైస్తవులు “ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరానుసారమైన ప్రాచీన స్థితి గలవారము కాక ఆత్మానుసారమైన నవీనస్థితి గలవారమై సేవ చేయుచున్నాము” రోమా 7:6. ఆత్మానుసారమైన నవీనస్థితి, యేసు క్రీస్తు రక్తముపై మరియు పరిశుద్ధాత్మ సహవాసముపై ఆధారపడిన కృపా సిద్ధాంతములను కోరుచున్నది (రోమా 8:1, 2). దయచేసి 2 కొరింథీ. 3:1-6 చదవండి. పాత నిబంధన చట్టమువలె, నూతన నిబంధన చట్టము పాపమును ఆరోపించదు (రోమా 5:13; హెబ్రీ. 8:7-12). అది మానవ ఆత్మ యొక్క ఎదుగుదల దృగ్విషయమును వివరిస్తుంది.

వారు దానిని అంగీకరించుటకు జాగ్రత్త పడినట్లయితే, ఆదాము నుండి మోషే వరకు జీవించిన ప్రజలు మెల్కీసెదెకు యాజకత్వము మరియు జీవనియమము కలిగియుండిరి (ఆది. 14:18-20; 26:5). వారిపై పాపారోపణ లేదు ఎందుకంటె, ప్రకృతి చట్టమువలె, జీవనియమము పాపులపై నేరస్థాపన చేయలేదు (రోమా 5:13, 14). అప్పుడు ప్రజల యొక్క “పాపము లెక్కించుట” లేనప్పటికి, వారు జీవము కలిగిలేరు. దేవుని ప్రకృతి చట్టమును అనుసరించుటలో వ్యవసాయదారుడు తప్పి పోయిన యెడల అతడు నేరస్థుడుగా స్థాపింపబడడు, అయితే అతడు మంచి పంటను కోయలేడు.

యేసు ద్వారా కృప వచ్చియున్నది. మానవులకు కృప ఎందుకు అవసరమైనది? అని మనము అడుగవచ్చును. జీవమును గూర్చిన సత్యమేమనగా మానవాళికి కృప ఎందుకు అనునదే (యోహాను 1:17). తన సృష్టినందలి దేవుని ఉద్దేశమును బట్టి దేవుని కృప ఇవ్వబడినదని మనము అర్థము చేసికొనవలెను. గత పాఠములో మనము, యోహాను సువార్త నుండి మరియు అతని మొదటి పత్రిక నుండి దేవుని ఉద్దేశమును గూర్చి అధ్యయనము చేసియుంటిమి. ఈ పాఠమునందు, యేసు యొక్క యాజ కత్వమునందు పాపపరిహారార్థబలిని బట్టి క్రైస్తవులు నిరంతరము పొందు కృపను గూర్చి అధ్యయనము చేయుదము. సృష్టినందలి దేవుని ఉద్దేశమును గూర్చిన సత్యము మరియు ఆయన ఉద్దేశమును నెరవేర్చుటకు కావలసిన కృప అను రెండింటితో మానవులకు సేవ చేయుటకు యేసుక్రీస్తు యాజకత్వము పనిజేస్తుంది. ఈ యాజక త్వమును గూర్చి బైబిలునందు పూర్తిగా వివరించిన పత్రిక హెబ్రీ పత్రిక మాత్రమే.

## పాఠము

పౌలు తిమోతికి ఇలా మనవి చేసినాడు:

*కాబట్టి నీవు మన ప్రభువు విషయమైన సాక్ష్యమును గూర్చియైనను, ఆయన ఖైదీనైన నన్ను గూర్చియైనను సిగ్గుపడక, దేవుని శక్తినిబట్టి సువార్త నిమిత్తమైన శ్రమను భవములో పాలివాడవైయుండుము. మన క్రియలను బట్టి కాక తన స్వకీయ సంకల్ప మును బట్టియు, అనాది*

*కాలముననే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినది యు, క్రీస్తుయేసను మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడినదియునైన* ***తన కృపను బట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను.*** *ఆ క్రీస్తు యేసు, మరణమును నిర్ధకము చేసి* ***జీవమును అక్షయతను*** *సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను.* *2 తిమోతి 1:8-10*

క్రైస్తవులు తిరిగి జన్మించియున్నారు (యోహాను 1:12, 13). మనము“మరణములో నుండి జీవములోనికి దాటియున్నాము” (1 యోహాను 3:14). దేవుని రాజ్యపు సందేశము నందలి మన విశ్వాసమును బట్టియు మరియు ఆ రాజ్యమునందు దేవుని పిల్లలముగా మన స్థానమును బట్టియు ఇది సంభవించెను. దేవుని రాజ్యమునందు మన పాత్రను గూర్చి “అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువు,” మన మారుమనస్సు నందు నూతన నిబంధనను అంగీకరించునట్లు మనలను కదిలించెను (అపొ. కార్య. 20:21, 25; హెబ్రీ. 8:10-12). మన “పాప స్వభావమును విసర్జించుట” కొరకైన బాప్తిస్మములోని దేవుని శక్తినందలి మన విశ్వాసము, భూమిమీద సాతాను రాజ్యములో నుండి యేసు రాజ్యములోనికి మన అలవాట్లను కదిలించెను (రోమా 6:3, 4; 1 కొరింథీ. 6:11; కొలొస్స. 1:13, 14; 2:11, 12). “అటువలె మీరును (మనమును) పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులుగాను మిమ్మునుమీరే (మనలను మనమే) యెంచుకొనుడి” రోమా 6:11.

“ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతు లముగా తీర్చబడుటకై లేపబడెను” రోమా 4:25 కాబట్టి ఇది జరిగెను. లోక రాజ్యము నందలి పాపులు తిరిగి జన్మించునట్లుగా, యేసు సిలువపై మరణమునకు అప్పగింపబడెను. క్రైస్తవులు క్రీస్తుందు నీతిమంతులుగా తీర్చబడిన జీవితమును జీవించునట్లు దేవుడు యేసును లేపెను (రోమా 5:18-21). మానవజాతిని సృజించుట కొరకు మరియు ఆయన నూతన నిబంధన కొరకైన దేవుని ఉద్దేశము ఇప్పుడు “క్రీస్తునందు” కార్య రూపము దాల్చినది. దయచేసి ఎఫెసీ. 1:3-14 చదవండి మరియు దేవుడు “క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును” మనకెలా అను గ్రహించెనో జాగ్రత్తగా గమనించండి. “దేవుడాయనను అధిపతిగాను రక్షకునిగాను తన దక్షిణహస్త బలముచేత హెచ్చించి,” “క్రీస్తునందు” “మానవ ప్రమేయమైన” ఆయన రాజ్యమును పాలించునట్లు జేసినాడు (అపొ. కార్య. 5:31). కృప ద్వారా క్రైస్తవులు పొందిన ఈ ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములన్నిటి కొరకైన దేవుని ఉద్దేశము “మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయైయున్నాడు” కొలొస్స. 1:27.

“విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు” కృప, మన తండ్రియైన దేవునితో సహ వాసమును ఆనందించుటకు ప్రస్తుతం క్రైస్తవులను అనుమతిస్తుంది (1 యోహాను 1:3). యోహాను పత్రిక సందర్భములో “సహవాసము” అను గ్రీకు మాట, ప్రభువు రాత్రి భోజనములో పాలు పొందుటలో మరియు ఇతర నూతన నిబంధన సహవాస ములకు వాడబడిన అర్థములోనే తర్జుమా చేయబడినది (కొరింథీయులకు వ్రాయ బడిన పత్రికలు అను నా పుస్తకములో నాలుగవ భాగము, అయిదవ పాఠమును చూడండి). యేసుక్రీస్తు రక్తమునందలి క్రైస్తవుల విశ్వాసమును బట్టి ఈ సహవాసము నందు చీకటి ఎంత మాత్రమునులేదు. అపొస్తలుడైన పౌలు “కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడునుగాక. దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తిగలవారమగునట్లు, ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు” (2 కొరింథీ. 1:3, 4).

ఆదాము హవ్వలు దేవుని మొదటి నిబంధనను మీరుట వలన, తండ్రియైన దేవుడు మరియు ఆయన పిల్లల మధ్య ఈ స్వచ్ఛమైన గుణముగల సహవాసమును భూమిమీద ఆనందించ వీలుకాదు. హెబ్రీ. 11వ అధ్యాయమునందు గుర్తింపబడిన విశ్వాసులైన ఆ గొప్ప ప్రజలు, వారి విశ్వాసమును బట్టి నీతిమంతులు అను బహుమాన ముతో ఆశీర్వాదింపబడినారు. అయితే వారింకా క్రైస్తవులు ఇప్పుడు ఆనందిస్తున్న విధముగా దేవునితో అంతర్గత సహవాసమును ఆనందించుట లేదు ( హెబ్రీ. 11:39, 40). వారి విశ్వాసము నాధారము చేసికొని మరియు వారి కొరకైన దేవుని ప్రణాళికను బట్టి, వారు అద్భుతమైన సంబంధం కలిగి ఉన్నారు. వారి సహవాసము అధికముగా శ్రేష్టమైన స్థాయి కలిగి ఉన్నది. విశ్వాసులైన మరియు మారుమనస్సు పొందిన క్రైస్తవులు, మన తండ్రితో అంతర్గతమైన మరియు శ్రేష్ఠమైన గుణముగల సహవాసమును ఆనంది స్తారు. మరొక విధముగా, పరలోకములో సింహాసనాసీనుడైన సర్వశక్తిమంతుడైన దేవునితో మనము సహవాసము కలిగియున్నాము. అదే సమయములో ఈ అంత్య దినములలో మనతో నివసించుటకు దేవుడు పరిశుద్ధాత్మను అనుగ్రహించుట వలన, మనము తండ్రియైన దేవునితో యేసుక్రీస్తుతో సహవాసము కలిగియున్నాము. దయచేసి 1 యోహాను 3:21-24; 4:4, 12, 13; 2 కొరింథీ. 13:14; అపొ. కార్య. 2:17, 38; 5:32 చదవండి. యేసు తన శిష్యులతో ఇలా చెప్పియున్నాడు:

*కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి ఈవుల నియ్యనెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించు ననెను”* *లూకా 11:13*

అయితే యేసు తాను మహిమ పరచబడనంత వరకు ఇది సంభవింపదని కూడ చెప్పి యున్నాడు:

*ఆ పండుగలో మహాదినమైన అంత్య దినమున యేసు నిలిచి ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నా యందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులో నుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను. తన యందు విశ్వాసముంచు*

*వారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమ పరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అను గ్రహింపబడియుండలేదు. యోహాను 7:37-39*

ఆదాము హవ్వలు పాపము చేసిన దగ్గర నుండి, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధ యొక్క కృప, దేవునికి మరియు ఆయన ప్రజలకు మధ్య సహవాసము కొరకు ఆధారమైయున్నది. హేబెలు విశ్వాసము ద్వారా నీతిమంతుడుగా తీర్చబడినాడు; అయినప్పటికి, ఈ బోధను క్రియాత్మకము చేయుటకు కావలసిన విశ్వాస లక్షణము; పరీక్షింపబడి, పరీక్షకు నిలిచిన యోగ్యమైన విశ్వాసము (హెబ్రీ. 11:4; యాకోబు 1:2-4; 2:16-24). దేవుడు శారా ద్వారా అబ్రాహామునకు కుమారుని వాగ్దానము చేసిన సమయములో ఈ బోధ లేఖనములలో వ్రాయ బడినది (ఆది. 15:6). పరిశుద్ధాత్ముడైన దేవునితో సహవాసము కలిగియుండుట కొరకు "ఆదాము నందున్న" పరిపక్వత చెందిన ప్రజలకు వారి విశ్వాసముపై ఆధారపడిన నీతిదానము అవసరమై యున్నది. ప్రజలు మంచి చెడులు వివేచించు సామర్థ్యము కలిగియున్నారు అయితే మనము మంచి ఏదో చెడేదో ఎరుగవలసియున్నది. పాప పరిహార్థబలిగా సిలువపై యేసు కార్చిన రక్తము నందలి మన విశ్వాసమునుబట్టి, క్రైస్తవులు నేర్చు కొంటూఉండగా, మనము నీతిమంతులముగా లెక్కించబడతాము (1 యోహాను2:2).

క్రైస్తవుల ఉద్దేశములు తప్పనిసరిగా నిరంతరము నీతిని అభ్యసిస్తూ ఉండాలి. బాప్తిస్మమునకు ముందు మనము మారుమనస్సు పొందినప్పుడు, "మనలను" మనము దేవునికి సజీవ యాగముగా అర్పించుకొంటామని అలాగే మన అవయవములను "నీతి సాధనములుగా" అర్పించుకొంటామని నిర్ణయించుకొన్నాము (రోమా 6:13). మన మారుమనస్సు గాని లేక మనము నీతిని అభ్యసించుట గాని దేవుని నీతి దానము నకు బయానాగా ఉండవు. అది సిలువపై యేసు చిందించిన తన రక్తమునందలి మన విశ్వాసము; అయినప్పటికి, మన విశ్వాసము యొక్క లక్షణము "సంపూర్ణ విశ్వాసము" యాకోబు 2:19-26 చూడండి. సంపూర్ణ విశ్వాసము కలిగి యుండుట అనగా నీతినభ్య సించవలెనన్న మన ఉద్దేశము. మనము మంచినెన్నుకొనజూస్తాము కాని మనకు ఎల్లప్పుడూ మంచి తెలియదు లేక "యేసు త్రాగు గిన్నెలోనిది మనము త్రాగు"ఆత్మీయ బలము మనకు లేదు (మార్కు 10:38).

క్రైస్తవులు దేవుని మహిమ పొందలేక పోవచ్చును అయితే, మన మభ్యసించవలె నను కొన్నది అది కాదు. మనము యేసు బోధలను తరచుగా తప్పిపోతుంటాము కాబట్టి మనకు క్రొత్త జన్మ అను వరమును ఇచ్చుటకు మరియు క్రైస్తవులను అనుసరించు నీతిమంతులుగా తీర్చు బోధ కొరకు దేవుడు యేసును సిలువకు పంపినాడు.

*ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతిబయలుపడుచున్నది; దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు. అది యేసు క్రీస్తునందలి విశ్వాస మూలమైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియైయున్నది. ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవు చున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసు నందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపము లను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతిమంతు డును యేసునందు విశ్వాసముగల వానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.*

*రోమా 3:21-26*

నేటి దేవుని ప్రజల ద్వారా మరియు ఇంతకు ముందు జీవించిన వారి ద్వారా ఆనందించబడిన విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధ యొక్క కృపనందలి వ్యత్యాసము బలి యొక్క యోగ్యతనందు కనుగొనబడుతుంది. అప్పటి విశ్వాసులైన ప్రజల మనస్సాక్షిని శుద్ధిపర చుటలో జంతుబలి పనిచేయలేదు (హెబ్రీ. 9:11-14). యేసు రక్తమునందలి నూతన నిబంధన ఇది. "నేనువారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు" హెబ్రీ. 8:12. జంతుబలుల నందలి విశ్వాసము విశ్వాసు లైన ప్రజలకు దేవుని నీతి దానమును అనుగ్రహించెను గాని వారి మనస్సాక్షిలోని దోషమును అది శుద్ధిచేయలేదు (హెబ్రీ. 10:1-3). వారు దేవునితో సహవాసము కలిగియుండియుండవచ్చును అయితే అది క్రైస్తవులు ఆనందించునంతటి అంతర్గతమైనది కాదు. ఆ జీవాత్మలలో పరిశుద్ధాత్ముడు నివసించలేదు. క్రైస్తవులు పరిశుద్ధాత్మ సన్నిధిని గుర్తెరుగగలరు; కాబట్టి, "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి, విమోచన దినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు" ఎఫెసీ. 4:30.

అంత్య దినములలో విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను బోధ యొక్క ఉద్దేశము, మన తండ్రియైన దేవునితో క్రైస్తవులకు సమాధానము నిచ్చుట, అప్పుడు సృష్టిలో ఆయన ఉద్దేశము మనలో పరిపూర్ణమవుతుంది. రోమా 5:1-5 చూడుము. ఈ కృప వలన, మన శీలము మరియు వ్యక్తిత్వమునందు ఎరిగినవని మనము కనుగొన్న వాటిని గూర్చి దోషభావము లేకుండ మనలను మనము పరీక్షించు కొనవలెను (2 కొరింథీ. 13:5). అనీతిప్రవర్తన తిరిగి సంభవించటం మన పోకడ అవుతుంది; మనము మన అంతరాత్మను పరీక్షించుకొనవలెను. దీనిని మనము మన సొంత ఆత్మలతో చేసికొంటాము (1 కొరింథీ. 2:11; 9:27). మనలో "మనము" స్థిరపరచ వలసిన తప్పును మనము కనుగొన్న తరువాత, ఈ పాపమును మనము మనతోను, దేవునితోను ఒప్పుకొనవలెను. మన అనైతిక ప్రవర్తనవలన ఇతర వ్యక్తి హాని పొందినట్లయితే, వారితో మనము మన పాపమును ఒప్పుకొనవలెను. విశ్వాసులైన క్రైస్తవులు మహిమ నుండి

మహిమకు ఎదుగుచుండగా మన బలహీనతలు, అజ్ఞానమును గూర్చి, ఈ కృప దోషారోపణలేని మనస్సాక్షిని నిర్వ హిస్తుంది (2 కొరింథీ. 3:18).

విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధకు యోహాను అభిప్రాయ ములు, అతని పత్రిక అంతట వెదజల్లబడినవి. ఈ పాఠమునందలి లేఖనములు మరియు పైన చూపించిన విషయములన్ని గ్రహీతలు అర్థము చేసికొనియున్నారని అతడు తలచుటవలన, అతడు కేవలం వాటిని ఈ బోధకు ఉదహరించినాడు (1 యోహాను 2:27). క్రైస్తవులు నీతిమంతులుగా తీర్చబడిన జీవితములకు క్రింది లేఖనములు సూచించబడినవి.

> *అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము, అప్పుడు ఆయన కుమారు డైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.* 1 యోహాను 1:7

> *మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి, సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.* 1:9

> *నా పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు. ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపము లకు మాత్రమే కాదు, సర్వలోకమునకును శాంతికరమైయున్నాడు.* 2:1, 2

> *ఆయన నీతిమంతుడని మీరెరిగియున్న యెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదుము* 2:29

> *పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపములను తీసి వేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును; ఆయన యందు పాపమేమియు లేదు* 3:4, 5

> *సకల దుర్నీతి పాపము; అయితే మరణకరము కాని పాపము కలదు. దేవుని మూల ముగా పుట్టి యున్నవాడెవడును పాపము చేయడని యెరుగుదుము. దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను భద్రముచేసికొనును గనుక దుష్టుడు వాని ముట్టడు* 5:17, 18

పైన చెప్పిన లేఖనముల యొక్క అర్థమును నిర్ణయించు మన ప్రయత్నములో, సరియైన బైబిలు వ్యాఖ్యాన సూత్రములను అనుసరించునట్లు మనము జ్ఞాపకము చేయబడ్డాము. దయచేసి ఉపోద్ఘాతమునందలి "అప్పుడు అక్కడ" (exegetical) సమాచారమును మరియు ఈ పత్రిక మొదటి పాఠమును తిరిగి చూడండి. గతములో ఒకానొక సమయములో, డొసెటిసమ్ ద్వారా పట్టబడిన ఒక గుంపు ప్రజలు సంఘము తో కలిసిపోయినారు. యోహాను వారిని "క్రీస్తు విరోధులు"గా గుర్తించినాడు. వారి ప్రాథమిక నమ్మకములలో ఒకటి క్రీస్తు భౌతిక దేహములో వచ్చి ఉండడు అని. ఇది "మంచిది ఆత్మ సంబంధమైనది; కాబట్టి ఆత్మ సంబంధము కానిది దుష్టత్వము" అను వారివేదాంతముపై ఆధారపడియున్నది. వారు యేసుక్రీస్తును అంగీకరించినట్లు కనిపిస్తారు; అయినప్పటికి, ఆయన ఆదాము శరీరమునందు నివసించునట్లు "అలా కనిపిస్తుంది" అని చెబుతారు. ఇంకా వారు దేవునితో సహవాసము కలిగియున్నట్లు చెప్పుకొంటారు. యోహాను తన మొదటి పత్రిక వ్రాసే సమయమునకు, వారు సంఘ మును విడచి వెళ్ళినారు, ఒక వేళ వేరు వేరు సంఘములై యుండవచ్చును, అయితే వారింకా సంఘమును బయటకు లాగుటకు ప్రయత్ని స్తూనే ఉన్నారు (1 యోహాను 2:26). సంఘము సర్వసత్యమేమిటి అను దానిని గూర్చి "మైకము కమ్మినట్లు"గా ఉన్నట్లు కనిపిస్తుంది, అయితే సత్యము తప్ప ఏమి లేదు. వారికిపూర్తి సమాచారము అందివ్వబడినదని వారిని ఒప్పించుటకు యోహాను వ్రాసియున్నాడు (1 యోహాను 2:21, 27).

గ్రహీతల యొక్క నమ్మకమును పునరుద్ధరించు పనిని యోహాను ఈ విధముగా సమీపించి నాడు. అతడు మొదట తత్వవేత్తలు చర్చించుటకు ఇష్టపడు ప్రశ్న, "జీవిత మనగా ఏమిటి?" అను దానికి జవాబిచ్చినాడు; తరువాత అతడు దేవునితో సహవాసము అను అంశమును పరి చయము చేసినాడు (1 యోహాను 1:5, 6). క్రీస్తు విరోధులు తమ వేదాంతమునందు ఎంత అవ కతవకగా ఉన్నారో యోహాను పద్ధతి ప్రకారము చూపించినాడు. మొదటి అధ్యాయములో, "ఆదామునందు" పరిపక్వత చెందని వ్యక్తి పాపపరిహార్థబలి లేకుండ దేవునితో సహవాసము కలిగియున్నట్లు ఎలా చెప్పుకొంటాడో యోహాను చూపించినాడు. వారు దేవునితో సహవాసము కలదని చెప్పికొనియున్నారు కాని "యేసుక్రీస్తు శరీరధారిగా వచ్చెనని" విశ్వసించలేదు (1 యోహాను 4:2).

> *నీళ్ల ద్వారాను రక్తము ద్వారాను వచ్చినవాడు ఈయనే, అనగా యేసుక్రీస్తే. ఈయన నీళ్లతో మాత్రము గాక నీళ్లతోను రక్తముతోను వచ్చెను. ఆత్మ సత్యము గనుక సాక్ష్య మిచ్చువాడు ఆత్మయే. సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్లును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించియున్నారు. మనము మనుష్యుల సాక్ష్యము అంగీకరించుచున్నాము గదా! దేవుని సాక్ష్యము మరి బలమైనది. దేవుని సాక్ష్యము ఆయన తన కుమారుని గూర్చి ఇచ్చినదే.* 1 యోహాను 5:6-9

యోహాను, యేసు మృత శరీరము ఇంకా సిలువకు వ్రేలాడుతుండగా, ఆయన శరీరము నుండి కారిన నీళ్ళు రక్తమును గూర్చి నిజముగా సాక్ష్యమిస్తున్నాడు (యోహాను 19:33-35). 2:18లో క్రీస్తు విరోధిని గుర్తింపక మునుపు, యోహాను మరొక అసంగతమును సూచించినాడు: క్రీస్తు శరీరములోని సభ్యులను ప్రేమించకుండ దేవునితో సహవాసము కలిగియున్నామని ఎవరూ చెప్పుకొనలేరు (1 యోహాను 2:9). క్రీస్తు విరోధులు బయటకు వెళ్ళినారు కాని వారు ఇంకా దేవుని ప్రజలను బయటకు లాగుటకు ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రేమ కార్యము కాదు.

ఈ పాఠము యొక్క అంశమును అర్థము చేసికొనుటకు అవసరమైన సమాచార మును యోహాను తన మొదటి పత్రికలో పొందుపరచినాడు: "వెలుగులో నడచుట" పై జాబితానందలి లేఖనములను సంక్షేప ప్రకటనలో ఆలోచన చేయుదము. క్రైస్తవులు పరలోక స్థలములలో "కరుణా పీఠము" పై నివసిస్తున్నారు (ఎఫెసీ. 2:7; హెబ్రీ.6:18, 20; 9:23-26). దేవుని రాజ్యపు భవిష్యద్ పిల్లలతో సహవసించుటకు దైవమునకు తగిన నివాసము. అనగా చీకటిలేని పరిసరాలను ఇది మనకు ఇస్తుంది. ఆదాము హవ్వలు మంచి చెడులు ఎరుగక ముందు మానవ జాతి ఆనందించిన అదే మానసిక ఆత్మీయ పరిసరమది. దేవుడు, మానవులు తోటలో అన్యోన్య సహవాసము కలిగి ఉన్నారు. అది ప్రాథమిక సంబంధము. పాపము, మరణము లోకరాజ్యములో ప్రవేశించినందు వలన, మనలను సృజించుటలో దేవుని ఉద్దేశము నెరవేర్చబడుటకు, దేవుని కృప క్రైస్తవులకు అనుగ్రహించుటకు, యేసుక్రీస్తు యొక్క యాజకత్వము అవసరమై యున్నది (1 యోహాను 3:1). యేసు ఒక్కసారే మన కొరకు సిలువపై తన రక్తమును అర్పించినాడు (హెబ్రీ. 7:27). విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటలో, మన ప్రధాన యాజకుడైన యేసు స్వరక్తము నిరంతరము ఇవ్వబడుతుంది. విశ్వాసులైన క్రైస్తవులు,"తెరవెనుక" దేవుని సన్నిధిలో కరుణాపీఠముపై జీవిస్తారు (హెబ్రీ. 6:19, 20). దేవుని నూతన నిబంధనలో ఇవ్వబడిన జీవనియమములు, క్రైస్తవులు దోష రహితులు అయినందున, ఇప్పుడవి వారి హృదయములు, మనస్సులలో వ్రాయబడినవి. పరిశుద్ధాత్మ సన్నిధి ద్వారా దేవుడు యేసుక్రీస్తు మనతో ఉన్నారు (1 యోహాను 3:24; 4:12, 13).

"ఆయన యందు పాపమేమియు లేదు. ఆయనయందు నిలిచియుండు వాడెవడును పాపము చేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడనులేదు ఎరుగను లేదు" 1 యోహాను 5:5, 6; ఈ లేఖనమును గూర్చి కొన్ని ప్రశ్నలు ఉండ వచ్చును. ఈ లేఖనమును మనము యోహాను నొక్కి చెప్పిన ఇతర వాక్యముల సందర్భమునందు చదువవలెను. ఉదాహరణకు, "మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనము మోసపుచ్చుకొందుము" 1 యోహాను 1:8. క్రైస్తవులు పాపము చేయకపోయినట్లయితే, ప్రాయశ్చిత్తార్థబలిగా యేసు మనకు అక్కర లేదు; అయితే, ఉద్దేశపూర్వకముగా పాపము చేయు క్రైస్తవులను శుద్ధి చేయుటకు యేసు రక్తము చిందింపబడలేదు (హెబ్రీ. 10:26, 27). ఉద్దేశపూర్వకమైన పాపము; క్రైస్తవుడు మారుమనస్సు పొందిన వైఖరితో పాపమును ఒప్పుకొని, పాప క్షమాపణ కొరకు అడుగక పోయినట్లయితే, అది మరణకరమైన పాపము (1 యోహాను 5:16; అపొ. కార్య. 8:22). "మరణకరము కాని పాపము కలదు" 1 యోహాను 5:17. ఈ పాపము అజ్ఞానముచేతనో, బలహీనతచేతనో చేసేది (1 కొరింథీ. 8:11-13).

"ఆయన నీతిమంతుడైయున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు." నీతిని అభ్యసించుట క్రైస్తవుల గురియైయున్నది. ప్రాయశిత్తార్థబలినందలి ఇతర విశ్వాసములతో కలిపి ఈ వైఖరి మనకు నీతి దానమును ఇస్తుంది. మన పరిశుద్ధ పరచు కార్యక్రమములో మనము పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడుచుండగా, ఈ విధముగా పరిశుద్ధుడైన తండ్రితో మనము సమాధానము కలిగిఉంటాము (రోమా 5:1; 1 పేతురు 1:2, 15).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. మానవ జాతిని సృజించుటలో దేవుని ఉద్దేశమేమైయున్నది? ఆయన ఉద్దేశమును సాధించుటకు దేవుడు ఎప్పుడు కృపను ఇవ్వవలసిన అవసరం ఉన్నది?
2. రోమా 4:25లో అపొస్తలుడైన పౌలు మాట్లాడిన సిలువపై ఆధారపడిన రెండు కృప బోధలను పేర్కొనుము. ఈ బోధలు ఏదెను తోట దృశ్యమునకు సమానమైన ఆత్మీయ/మానసిక పరిసరాలను ఎలా కల్పిస్తుంది? దేవుడు ఇప్పుడు క్రైస్తవులకు అందిస్తున్న ఈ పరిసరము కొరకైన ఉద్దేశమేమైయున్నది?
3. పతనమైన మనిషికొరకు దేవుడు ముందుగా అందించిన ఏర్పాట్లకంటె, యేసు ప్రాయశ్చిత్తార్థబలి మరియు పరిశుద్ధాత్మ యొక్క సన్నిధి దేవుని ప్రజల పరిస్థితిని ఎలా మెరుగు పరుస్తుంది? దేవుడు చేసిన నూతన ఏర్పాట్లను బట్టి ఆయన క్రైస్తవుల నుండి ఏమి ఎదురు చూస్తున్నాడు?
4. తండ్రియైన దేవునితో క్రైస్తవుల సహవాసము "అంతర్గతము మరియు శ్రేష్టమైనదిగా" ఏ ఉద్దేశముతో వివరించబడినది? దేవుడు శ్రేష్ఠుడు అను మతము నుండి ఈ సహవాసము ఎలా వ్యత్యాసమైనది? అంతర్గత సంబంధములో ఎద్దుల, మేకల రక్తము కంటె, దేవుని ప్రజలకు యేసు రక్తము శ్రేష్టమైనదిగా ఎలా పనిచేస్తుంది?
5. 1 యోహాను 3:7లో యోహాను ఉద్దేశమేమి? అతడు "ఆయన నీతిమంతుడై యున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు" అని వ్రాశాడు. యేసు ఎంత నీతిమంతుడు? క్రైస్తవులు ఆయన అంత నీతిమంతులు అంటె మనమెలా అర్థము చేసికొంటాము? ఈ చర్చలోనికి "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అను బోధ ఎలా ప్రవేశించినది? ఈ బోధనందు క్రైస్తవులు కలిగి యున్న భాగములేవి? పైన చెప్పిన వాటిలోనికి "మరణకరము కాని పాపము" ఎలా ప్రవేశిస్తుంది?